ప్రజాజ్యోతి
ఖమ్మం
శుక్రవారం 8-3-2024 పేజీలు : 6



బోనకల్,మార్చి 07, ప్రజాజ్యోతి:
మండల పరిధిలోని కలకోట మేజర్ గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూములు ఆక్రమణ తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ ఉన్నారు,ఆక్రమణలను అడ్డుకోవలసిన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూముల సంరక్షణలో విఫలమవుతున్నారు,కాలువలు,గట్లు, వాగులు,డొంకలే కాదు ఏకంగా ఖాళీ ప్రభుత్వ స్థలాలను కూడా ఆక్రమిస్తున్నారు రాబందులు,రాపల్లి నుండి కలకోట వరకు రైతులకు సాగునీరందించే ఎన్ ఎస్ పి మేజర్ కాలువ జాడే లేదు,ఎత్తి పోతల దిమ్మలు శిధిలావస్థలో దర్శనమిస్తున్నాయి,గ్రామంలో ఆక్రమణదా రులు చెలరేగిపోతున్నారు ఎప్పటి కప్పుడు గ్రామంలో జరిగే రెవిన్యూ అక్రమ ఆక్రమణల విషయాలను ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన గ్రామ రెవిన్యూ అధికారులు లేకపోవటంమే బరితెగింపుకు కారణమని స్థానికుల గుసగుసలు,

మిగతా 2లో...

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు






- పట్టించుకోని రెవెన్యూ అధికారులు!
- ఆక్రమణలో తక్కిడి పుల్లయ్య గద్ద!
- ప్రభుత్వ భూముల ఆక్రమణలో పాత్రదారులు సూత్రదారులు ఎవరు?
- అక్రమణ దారుల నుండి భూమిని విడిపించాలి
- దళిత నాయకులు యంగల ఆనందరావు

# పూజకు వేళాయెరా!

- నేడు మహాశివరాత్రి - తమ తమ ఏర్పాట్లలో భక్తజనులు

- అర్ధరాత్రి దాటిన నుండి ప్రారంభమైన అభిషేకాలు - ముస్తాబైన గణపేశ్వరాలయం - పోలీసుల పటిష్ట బందోబస్తు



కూసుమంచి మార్చి07 ప్రజాజ్యోతి

ప్రపంచ దేశాల్లో భారతీయ సాంప్రదాయానికి పురాతనమైన ఆనవాళ్లు ఉన్నాయి. భారతీయ పురాణాల ప్రకారం బ్రహ్మ సృష్టికర్త. అయితే మహాశివుడు లయకారుడు. సర్వం తనలో లయం చేసుకునే మహాదేవదేవుడైన ఈశ్వరుడు లింగోద్భవ దర్శనంతో బ్రహ్మ విష్ణువుల అహంకారాన్ని రూపుమాపిన మహా పర్వదినమే మహాశివరాత్రి లింగోద్భావాన్ని ఈశ్వరుడి పుట్టినరోజు గా భావిస్తూ భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా హిందువులు మహాశివరాత్రిని ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. చెంబు నీళ్లు సమర్పిస్తే చాలు.. సంతోషపడిపోయి భక్తుల కోరికలను నెరవేర్చే బోళా శంకరుడి పండుగైన మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని శైవక్షేత్రాలు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూసుమంచిలో అతి ప్రాచీన పురాతన శివాలయం ఉత్సవాలకు సిద్ధమవుతోంది. కాకతీయ రాజులు

మిగతా 7లో...




# కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం

మిగతా 7లో...

# కబ్జాకోరల్లో ప్రభుత్వ భూములు!




- పట్టించుకోని రెవెన్యూ అధికారులు!
- ఆక్రమణలో తక్కిడి పుల్లయ్య గడ్డ!
- ప్రభుత్వ భూముల ఆక్రమణలో పాత్రదారులు సూత్రదారులు ఎవరు?
- అక్రమణ దారుల నుండి భూమిని విడిపించాలి
- దళిత నాయకులు:యంగల ఆనందరావు

**బోనకల్,మార్చి 07, ప్రజాజ్యోతి:**
మండల పరిధిలోని కలకోట మేజర్ గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూములు ఆక్రమణ తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ ఉన్నారు,ఆక్రమణలను అడ్డుకోవలసిన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూముల సంరక్షణలో విఫలమవుతున్నారు,కాలువలు,గట్లు, వాగులు,డొంకలే కాదు ఏకంగా ఖాళీ ప్రభుత్వ స్థలాలను కూడా ఆక్రమిస్తున్నారు రాబందులు,రాపల్లి నుండి కలకోట వరకు రైతులకు సాగునీరందించే ఎన్ ఎస్ పి మేజర్ కాలువ జాడే లేదు,ఎత్తి పోతల దిమ్మలు శిధిలావస్థలో దర్శనమిస్తున్నాయి,గ్రామంలో ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు ఎప్పటి కప్పుడు గ్రామంలో జరిగే రెవిన్యూ అక్రమ ఆక్రమణల విషయాలను ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన గ్రామ రెవిన్యూ అధికారులు లేకపోవటంమే బరితెగింపుకు కారణమని స్థానికుల గుసగుసలు,వివరాల్లోకి వెళ్తే1961 ముందు గ్రామంలోని ఎస్సీ కాలనీ రాళ్లవాగును ఆనుకొని నిర్మాణమై ఉంది అప్పుడు సంభవించిన వరదల కారణంగా రాళ్ల వాగు పొంగి ఇళ్లలోనికి నీళ్లు రావటం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూఉండేవారు,1961 లో వచ్చిన తుఫాను కారణంగా ప్రజలు నిరాశ్రయులు అయ్యారు,సమస్యను గుర్తించిన ఆనాటి ప్రభుత్వము పునరావసం క్రింద నూతనంగా ప్లాట్లను కొనుగోలు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసింది,రాళ్ళ వాగు వద్దగల పాత నివాసస్థలమైన గ్రామఖంతం భూమిని దళిత పెద్దలందరూ కలిసి ఆ రోజుల్లో ఉన్నత పాఠశాలకు కొంత స్థలాన్ని విరాళముగా ఇచ్చారు, మిగిలిన కొంత భాగం గ్రామాఖంతాన్ని వారసత్వం దారులు సాగుచేసుకొంటున్నారు అవి గ్రామ ఖంతాలు కావటం వలన వాటికి పట్టా మంజూరు కాదు కానీ వాటిని సహితం అక్రమ మార్గంలో పట్టాలు చేయుంచుకొన్నారు అక్కడితో ఆగకుండా,దానిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలమైన విడిభూమి తక్కిడి పుల్లయ్య గడ్డ, దానిని చెరువు కట్ట ఎగువ భాగం నుంచి దిగువన రాళ్లవాగు డొంక వరకు నేడు అక్రమణకు గురైంది,గతంలో చెరువు అలుగు నుంచి చావిటి మెట్టు వరకు డొంక కూడా ఉంది నేడు అది అదృశ్యమయ్యింది, దానికి ఆనుకొని విశాలముగా ఉన్న ప్రభుత్వ భూమి కూడా నేడు కబ్జా దారుల చేతుల్లో భందీ అయ్యింది.2012లో భారతసర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం నీటిపారుదల శాఖకు చెందిన భూములలో ఎటువంటి నిర్మాణాలు, ఆక్రమణలు చేయకూడదు. అలా జరిగినట్లు గుర్తించిన సందర్భంలో రెవెన్యూ అధికారులు ఆక్రమణలు తొలగించి కబ్జాదారులపైన చర్యలు చేపట్టాలి. కాని విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుంటే రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తక్కిడి పుల్లయ్య గడ్డకు ఆ పేరు ఎలా వచ్చింది?**
1950 సంవత్సర కాలంలో పశువుల కాపరి తక్కిడి పుల్లయ్య గేదలను ఆ గడ్డ మీద మేత మెపేవాడని పొద్దుస్తమానం గేదలును అక్కడే కాచే వాడని ఆరకంగా ఆగడ్డకు తక్కిడి పుల్లయ్య గడ్డ ఆపేరు వచ్చిందని పెద్దల మాట,కానీ కొందరు ఉద్దేశ పూర్వకంగా ఆ భూమిని కొట్టేయడానికి తక్కిడి పుల్లయ్యతొ తమకు లేని సంబంధం ఉన్నదని కట్టుకథలు అల్లి ఆక్రమించిన భూమి తొ పాటు మిగిలిన భూమిని కొల్లగొట్ట చూస్తున్నారని ప్రజలు చర్చించు కొంటున్నారు,
గ్రామానికి నలుదిక్కులా ఉన్న ప్రభుత్వ భూమిని ప్రజా వాడుకలో వివిధ పేర్లతో పిలిచేవారు వాటిలో గాడుదులు గడ్డ, తక్కిడి పుల్లయ్య గడ్డ, తంగేడు గడ్డ, నడిమి వాగు గడ్డ,కోతులు గడ్డ (మాన్యం), చాకలి గడ్డ (మాన్యం), పడమటి వాగు అవతల గడ్డ(పై చేలు),మాదుగుల గడ్డ (మాదుగల బీడు) మొదలైనవి ఉన్నాయి, ప్రజల అవసరార్థము ఆనాటి పెద్దలు 1950 కి ముందు ప్రత్యేక అవసరాల కోసం కొన్ని విడిభూములను ఆయా సామాజిక వర్గాలకు కేటాయించారు అందులో దళిత సామాజిక వర్గానికి తక్కిడి పుల్లయ్య గడ్డను కేటాయించారు.ఇది సుమారు 25 ఎకరాల ఖాళీగా ఉన్న ప్రభుత్వ అబాది భూమి 1950 నుంచి నేటి వరకూ దళిత ప్రజల సామూహిక వాడుకలో ఉంది, ఇటీవల కొందరి చూపు దానిపై పడింది దానిని ఆనుకొని ఉన్న భూముల యజమానులు ఎగువ అలుగు నుండి దిగువ రాళ్ళ వాగు వరకు అందిన కాడికి అందినంత కబ్జా చేశారు.అంతటి తో ఆగకుండా దిగువ బాగాన ఉన్న భూమిని ఓ పెద్దమనిషి ఏకంగా డోజర్ తో మట్టి చదును చేసి సింహాభాగం ఆక్రమించేసి అందులో సిమెంటు ప్లాట్ ఫారం కట్టి ప్రభుత్వధనాన్ని కాజెశాడు , మరో పెద్దాయన మట్టిని అమ్ముకొన్నాడు, ఇంకో పెద్దాయన పెద్ద చెరువు నీటి ముంపులో (రెవిన్యూ లో బకెట్ ల్యాండ్ కి ) భూమికి పట్టా తెప్పించుకొన్నాడు,రైతు కళ్ళం కూడా అక్రమంగా నిర్మాణం చేసి ప్రభుత్వ డబ్బును సహితం కొట్టేసారు,దానికి విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన టవర్ నిర్మాణం డబ్బులు సహితం అకౌంట్ లో జమ చేయించుకోవడం కోసమెరుపు,ఇంత జరుగుతున్నా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా నేటి వరకు రెవిన్యూ యంత్రాంగం దృష్టి సారించకుండా ఉదాశీనత వైఖరి పట్ల గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు.

**వర్షాకాలములో మిగులు నీరు ఎటు వెళ్ళాలి?**
వర్షాకాలంలో మిగులు నీరు పెద్ద చెరువు అలుగు నుండి దిగువకు ఎటు వెళ్ళాలో అర్థం కాని పరిస్తితి ఏర్పడింది.తక్కిడి పుల్లయ్య గడ్డ హరిజన మత్య పారిశ్రామిక సహకార సంఘం రిజిస్టర్ నెంబర్ 43 కి దిగువ భాగంలో ఉంది ఇందులో దళితులు చాపల పెంపకం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు, చెరువులోని నీరు సుమారు 1400 ఎకరాల పైచిలుకు ఆయకట్టు సాగులో ఉంది, వర్షాకాల సమయంలో అలుగు నుంచి వస్తున్న మిగులు వరద నీరు తక్కిడి పుల్లయ్య గడ్డలో ఉన్న వాగు ద్వారా రాళ్లవాగులో కలిసి వైరా నదిలో కలుస్తాయి ఇప్పుడు అక్రమణ వల్ల పై నుంచి వచ్చే వరద నీరు పోటెత్తి సమీప పంట పొలాలు నీటి ముంపుకు లోనవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు, అంతేకాకుండా ఇష్టానురీతిన డోజర్ల పెట్టి మట్టి తోలకం చేయడం ద్వారా గతంలో మాదిరిగా పశువులకు నిలువు జాగా లేకుండా పోయింది,ఒకప్పుడు సువిశాలంగా ఉన్న తక్కిడి పుల్లయ్య గడ్డ పట్టించుకొనే నాధుడులేక ఆక్రమణ దారుల చెరలో బందిఅయ్యి దిక్కులు చూస్తుంది

**సూత్ర దారులు పాత్రదారులు ఎవరు**
సూత్రదారులు పాత్రదారులు రెవిన్యూ శాఖఃలో ఆనాడు గ్రామంలో పనిచేసే కింది స్థాయి సిబ్బంది కారకులు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు, వాస్తవంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి సంబంధిత పత్రాలు ధ్రువీకరిస్తారు,కానీ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయకుండా ఒకరిద్దరు ఆనాటి గ్రామసేవకుల సూచనల మేరకు నీటి ముంపు, గ్రామఖంతాలు సహితం గతంలో పహాణిలో ఎక్కించుకొని దొడ్డిదారిలో సాదబై నామ ద్వారా నడి చెరువులో ఉన్న బకెట్ ల్యాండ్ కి సహితం పట్టాలు పొందారని పలువురు బాహటంగానే పేర్కొంటున్నారు,ఆక్రమణ విషయం భాహాటం అయినా గ్రామస్థాయి రాజకీయాలపైన ప్రభావం చూపుతాయోమోనని స్థానిక నాయకులు మౌనంలో ఉంటున్నారు,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి అక్రమార్కుల ఆట కట్టించాలని స్థానిక ప్రజలు అంటున్నారు.

**రెవిన్యూలో చట్టం ఏమి చెబుతుంది!**
బూ బదలాంపు పత్రాలు లేదా భూమికి సంబందించిన పత్రాలు ఉండాలి అలాగే ప్రభుత్వ రికార్డ్స్ లో సహితం నమోదయ్యి ఉండాలి రెవిన్యూ డిపార్టు మెంట్ ఇచ్చిన 13బి సర్టిఫికెట్ ఉండాలి లేనియెడల అది చట్టవ్యతిరేకం ల్యాండ్ ఏంక్రోచ్మెంట్ చట్టం 1905 సెక్షన్ 6,7 ప్రకారం ఎవరైనా ప్రభుత్వ భూమి గ్రామఖంతం కానీ అబాది భూమిని ఆక్రమించి కబ్జా చేసిన మండల రెవిన్యూ అధికారి మొదలుకొని కలెక్టర్ వరకు తగు విచారణ చేసి అది అన్యాక్రాంతం అని తేలితే నోటీసు ఇచ్చి అతనిని అరెస్ట్ చేసి ఆరు నెలలు శిక్ష ను విధించవచ్చు మరియు ప్రజా అవసరాల నిమిత్తం అట్టి భూమిని స్వాదినం చేసుకొని సామూహిక ఉపయోగానికి ఇవ్వవచ్చు,మరి ఇది జరిగేనా? చూద్దాం!

## అక్రమణల దారుల నుండి భూమిని విడిపించాలి

**జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి యంగల ఆనందరావు**



ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆక్రమణకు గురైన పెద్ద చెరువు అలుగు(మత్తర)ఎగువ భాగం నుండి దిగువ భాగం రాళ్ళ వాగువరకు అక్రమణలో ఉన్న డొంకతొ సహా తక్కిడి పుల్లయ్య గడ్డ ప్రభుత్వ భూమిని సర్వే చేసి ఆక్రమణ దారులనుండి విడిపించి దళిత కమ్యూనిటీ సామూహిక అవసరాల కోసం వినియోగించుకొనుటకు ప్రభుత్వ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని మండల దళిత నాయకులు,సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు.రెవెన్యూ అధికారులు స్థలాన్ని సంరక్షించాలని గ్రామ ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## మహాజాతరకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తు

**- సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి**



**కారేపల్లి, మార్చి 7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని పొలంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మహాశివరాత్రిని పురస్కరించుకుని జరగనున్న కోటిలింగాల మహా జాతరలో భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా విస్తృత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం జాతరలో ఏర్పాటు చేసిన బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతరలో దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు. వాహనాల నిలుపు స్థలాన్ని పరిశీలించారు.గుడి ప్రాంగణంలో సామాన్య భక్తులు కూడా దర్శించుకునే లా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కోటి లింగేశ్వర స్వామిని స్వయంగా చూసి దర్శించుకునే విధంగా బారికెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటికప్పుడు ఎస్ఐ తో కలిసి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.

## నీలాద్రి ఆలయ డైరెక్టర్లుగా దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు రామ్ లక్ష్మణ్

**తల్లాడ, మార్చి 7 (ప్రజాజ్యోతి):**





నీలాద్రి ఆలయ దేవస్థానం డైరెక్టర్లుగా తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, గౌడ సంఘం నాయకులు బొడ్డు రామ్ లక్ష్మణ్ గౌడ్ లను ఎంపిక చేశారు. ఈ మేరకు నీలాద్రి ఆలయ చైర్మన్ చీకటి నరసింహా రావు, ఆలయ ఈవో వెంకటరమణ నుండి గురువారం వారు నియామక పత్రాలను అందుకున్నారు. అనంతరం వారు ఇరువురు డైరెక్టర్లను చైర్మన్, ఈవో పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించి సత్కరిం చారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ డైరెక్టర్లుగా వీరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి, రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకం ఉంచి డైరెక్టర్లుగా ఎన్నుకున్నందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## పి.ఆర్.టి.యు తెలంగాణ సభ్యత్వ నమోదు ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి ఎస్.కే కుద్దుస్

**ఖమ్మం మార్చ్7 ప్రజా జ్యోతి**

నేడు పి.ఆర్.టి.యు తెలంగాణా ఖమ్మం జిల్లా శాఖ అధ్వర్యంలో పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోద్ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్.కే కుద్దుస్ ప్రారంభించారు . ఉపాధ్యాయ సమస్యలను తెలుసుకుని అనుగుణంగా పరిష్కారం కొరకు జిల్లా శాఖ కృషి చేస్తున్నమని జిల్లా అధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు అన్నారు . రూరల్ , అర్బన్ మండలంలోని పలు పాఠశాలలు సందర్శించిన జిల్లా బృందం హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వం లో అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందని అందుకోసం ఉపాధ్యాయులందరు పి.ఆర్.టి.యు తెలంగాణ సంఘానికి వెన్నుదన్నుగా నిలిచి సంఘము పటిష్టత కు పాటు పడాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్ కుమార్ , జిల్లా బాధ్యులు భూక్యా వీరేంద్ర , నవీన , రాష్ట్ర మహిళా కార్యదర్శి చావా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలుష్యంతో అంతుచిక్కని విష జ్వరాలు





**సత్తుపల్లి, మార్చి 8:(ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలు అంతు చిక్కని విష జ్వరాలతో విలవిలాడుతున్నారు. చిన్న పిల్లల దగ్గర నుండి ముసలి వారి వరకు ఈ జ్వరం బారిన పడ్డారు. కాలనీలో ఒక్కరోజు వ్యవధి లోనే 20 మంది ఈ జ్వరం బారిన పడటం గమనార్హం. తీవ్రమైన ఒళ్ళు,కీళ్ల నొప్పులు, జ్వరం, వాంతులు తో కూడిన లక్షణాలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.మా కాలనీకి అతి సమీపాన నిర్మించిన సైలోబంకర్ నుండి వెలువడే బొగ్గు మసి వల్లనే మాకు ఇలాంటి రోగాలు సంక్రమిస్తున్నాయని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా సింగరేణి అధికారులు స్పందించి మా ప్రాణాలను కాపాడాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. ఈ జ్వరాలపై ప్రభుత్వ వైద్యాధికారిని వివరణ కోరగా కిష్టారం లోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు మాత్రమే పై లక్షణాలతో ఆసుపత్రిలో చేరుతున్నారని రక్త పరీక్షలు నిర్వహించిన టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలుగా నిర్ధారణ కావడం లేదని ఇతర పరీక్షల కోసం రక్త నమూనాలను ఖమ్మం పంపినట్లు వివరించారు.

**ఎమ్మెల్యే చొరవతో హెల్త్ క్యాంప్**

మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీవాసులు అంతుచిక్కని విష జ్వరాలతో బాధపడుతున్నారని తెలుసుకొని తక్షణమే కాలనీవాసులకు వైద్య సహకారాలు అందాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి గంగారం పి.హెచ్.సి వైద్య అధికారి అవినాష్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం అంబేద్కర్ నగర్ కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఇబ్బందికర ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారిని అంబులెన్స్ ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సింగరేణి మండలంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కారేపల్లి, మార్చి 7 ప్రజాజ్యోతి:**







మండల పరిధిలో వివిధ గ్రామాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కారేపల్లి సెర్ప్ కార్యాలయంలో ఎంపీడీవో జి. సురేందర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది. కారేపల్లి కార్యాలయంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు ఇర్ప సుహాసిని, జిగట లక్ష్మి, సీసీలు చైతన్య,పుష్ప, గౌసియా బేగం,విజయలక్ష్మి,వెంకన్న, అకౌంటెంట్ నాగలక్ష్మి, గ్రామ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ సంఘము సహాయకులు తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో బాలిక సాధికార సంఘాన్ని డాక్టర్ శ్రేష్ఠ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌమార దశలో బాలికలలో వచ్చే మార్పులు, పరిశుభ్రత,పౌష్టికాహారం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి బాలికలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ స్వయం నిర్ణయాత్మక శక్తిని కలిగి ఉండి,మార్పు కనుగూనమైన సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని బాలికలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అక్తర్, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి,వనిత, కుమారి, భానుచంద్రిక, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.ప్రపంచ మహిళల దినోత్సవం సందర్భంగా సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పంచాయతీ ప్రత్యేక అధికారి మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ మాట్లాడుతూ నేడు మహిళలు వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనపరుస్తూ తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తూ పురుషులకు దీటుగా సమాజ సేవలో భాగస్వామ్యులవుతున్నారన్నారు ప్రభుత్వాలు మహిళా ఉన్నతిపట్ల తీసుకుంటున్న చర్యలే నేడు రాజకీయపరంగా ఉపాధి అవకాశాల్లో పోటీ పడుతున్నారన్నారు క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన నిర్వహిస్తూ దేశ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేస్తున్నారని కొనియాడారుఒక కార్మిక ఉద్యమం నుంచి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే పుట్టుకొచ్చిందని తెలుపుతూ గతంలో ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం చేసిన పోరాటాల ఫలితమే.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నిరంజన్ సీఆర్పీ రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి ప్రపంచానికే స్ఫూర్తి

**- పురుషులకు దీటుగా పలు రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు**

**- దినోత్సవ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం**

**బోనకల్, మార్చి 07, ప్రజాజ్యోతి:**



మహిళలకు అన్ని విధాలుగా సముచిత స్థానం కల్పించడంలో ముం దుంటామని తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం,మహిళా శ్రీ శక్తి భవన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ మహిళ స్త్రీశక్తి స్వరూపిణి అని మహిళలు గతేడాది సాధించిన విజయాలు, మునుముందు నిర్వహించే కార్యక్రమాలపై చర్చించేందుకు మహిళా దినోత్సవం వేదిక లాంటిదన్నారు. ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉన్నారని, ఎన్నోరంగాల్లో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మహిళలు బాలికల రక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. మండలంలో బాల్య వివాహాలను అరికట్టాలని తెలియజే శారు. మహిళా దినోత్సవ సందర్భంగా మండల మహిళా ఉద్యోగు లను, గ్రామ దీపికలు,అంగన్వాడి,ఆశా కార్యకర్తలను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు జి.రమేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు వి స్రవంతి, ఏసిడిపిఓ వీరభద్రమ్మ,ఆర్ ఐ జి లక్ష్మణ్,ఎంపిఎస్ శాస్త్రి,ఏపీఎమ్ యద్దనపుడి పద్మలత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,పంచాయతీ కార్యదర్శి దామల్ల కిరణ్ మహిళలు ఉన్నారు.

# ఎస్బిఐ బ్యాంక్ ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

**బోనకల్, మార్చి 07, ప్రజాజ్యోతి:**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణా ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని ఉపయోగించుకుంటున్నారని,బోనకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఎస్.బి.ఐ బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు లు మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బిజెపి,సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇబ్బందులను ఎదుర్కొంటుంది.2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి దాతలు సమర్పించిన బాండ్లను రాజకీయ పార్టీలు సమిష్టిగా 12,000 కోట్లకు పైగా అందుకోగా,బిజెపి ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుంది, ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55% ఉన్నాయని తెలిపారు.దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా మారిన తర్వాత, ఎంపిక చేసిన కార్పొరేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం చేసే అవకాశం గురించి బీజేపీ



స్పష్టంగా ఆందోళన చెందుతోందని,సమాచారాన్ని ప్రజలతో పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెచ్చిందని,వివరాలను పంచుకోవడానికి జూన్ 30, 2024 వరకు పొడిగించాలని కోరుతూ నిన్న, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తును దాఖలు చేసింది. ఎస్బిఐ బ్యాంక్ వెంటనే ఎలక్టోరల్ బాండ్లలో బిజెపి ప్రభుత్వం ఎంత దాచిందో ప్రజలకు బహిర్గతం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ రమేశ్,గాంధీపథం నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు,బోనకల్ గ్రామశాఖ అధ్యక్షుడు మరీదు శ్రీను,లాయర్ బాబు సురేష్,ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

# సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఖమ్మం మార్చి 7 ప్రజా జ్యోతి**
ఖమ్మం టీఎన్జీవో భవన్ లో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి 800 మంది మహిళలు హాజరు కావడం జరిగినది. సాంస్కృతిక కార్యకలాపాలతో ఖమ్మం జిల్లాలో కనివిని ఎరుగని రీతిలో సఖీ జాతీయ మహిళా మండలి తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో 86 కుటుంబాలకు సేవ చేసిన మహిళలకు సేవా రత్న మహిళా పురస్కార అవార్డు 2024 ను అందజేయడం జరిగినది. మహిళలు సేవారంగంలో రాణిస్తున్నారని, సఖీ జాతీయ మహిళా మండలి తరపున విద్యా వైద్య ఆరోగ్యం ఉపాధి కల్పనా దిశగా ప్రయత్నం చేస్తున్నారని మహిళల రుణం తీర్చుకోలేనిదని నరాల సత్యనారాయణ తెలియజేశారు. మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చక్కని ఆటపాటలతో మంచి ప్రదర్శన చేసి సఖీ జాతీయ మహిళా మండలి యొక్క ఉన్నత్యాన్ని చాటి చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ నాగమణి, నేషనల్ ప్రెసిడెంట్ మాధవి, నేషనల్ జనరల్ సెక్రెటరీ కుసుమ,



నేషనల్ కన్వీనర్ నాగమణి, నేషనల్ ట్రెజరర్ సంధ్య, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరీ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ లు శ్రీలత, కృష్ణవేణి, నేషనల్ కో- కన్వీనర్ గిరిజ, నేషనల్ జాయింట్ సెక్రటరీ సీతక్క, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ సునీత, దుగ్గిరాల కోటేశ్వరి, నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ శ్రావణి, జిల్లా అధ్యక్షురాలు ప్రీతి, ప్రోగ్రామింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయలక్ష్మి, స్టేట్ కోఆర్డినేటర్ షకీనా, స్టేట్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, స్టేట్ కన్వీనర్ నాగమణి, స్టేట్ జనరల్ సెక్రటరీ నిలవేణి, చాంద్ బి, స్టేట్ జాయింట్ సెక్రటరీ పద్మజ, స్టేట్ కమిటీ మెంబర్స్ నాగమణి, సోనీ, దీప్తి, మాధవి, నేషనల్ అడ్వైజర్ ప్రేమ కుమారి, రాజేశ్వరి, నిర్మల, నాగమణి, వెంకటరమణ, విజయలక్ష్మి, సువర్ణ, షమీం, పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం అర్బన్ మార్చి 7 ప్రజాజ్యోతి :**
మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవ సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వం పురుషులతో పాటుగా




కల్పించినప్పుడే మహిళా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు చైతన్యవంతంగా ఆలో చించి సమాన అవకాశాల కోసం చట్టసభల ద్వారా కొట్లాడాలని అప్పుడు మాత్రమే మహిళా దినోత్సవానికి సార్థకత ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సదస్సులో సీనియర్ మహిళ పెన్షనర్ను సన్మానించారు. రిటైర్డ్ మహిళలకు సమాన అవకా శాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్ విజయలక్ష్మి మరియు డాక్టర్ యలమూడి కావ్యచంద్ , అఖిల కంటి ఆసుపత్రి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత కొనసాగుతున్నదని ట్రోలింగ్ పేరుతో మహిళా వేధింపులు అధికమవుతున్నాయని ఆర్థిక అసమానతలు లేకుండా సమాన భాగస్వామ్యం ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె అరుణ భాయ్, శ్రీమతి లలిత తదితర సీనియర్ ఫ్యామిలీ పెన్షనర్ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాంబశివరావు , తాళ్లూరి వేణు, జనార్ధన్, డీకే శర్మ, పట్టణ నాయకులు రాధాకృష్ణ, హనుమంతరావు, వెంకట నారాయణ, రమేష్, బసవరావు, యు.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ఎండిఓ కు వినతి పత్రం

**ప్రజాజ్యోతి,మార్చి 7- ఏన్కూర్**
మండల పరిధిలోని రంగులు నాచారం గ్రామపంచాయతీలోని సమస్యలను వివరిస్తూ గురువారం గ్రామస్తులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎండిఓ రమేష్ కు వినతి పత్రం అందజేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎండిఓ తెలిపారు.

## దానవాయిగూడెంలో వాటర్ సప్లై పై అధికారులతో సమీక్ష సమావేశం : మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి



**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 7 ప్రజా జ్యోతి** : దానవాయిగూడెం లో ఫిల్టర్ బెడ్ నందు మున్సిపల్ కమిషనర్ వాటర్ సప్లై పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో లో వాటర్ సప్లై లైన్మెన్లు ఎవరైనా కమిషనర్ ఆదేశాలు లేకుండా ఎలా పడితే అలా నీళ్ళ వదలొద్దని నీళ్లు వదిలేటప్పుడు కమిషనర్కి తెలియజేయాలని చెప్పారు. నీళ్లు డివిజన్ వారీగా వదలటానికి షెడ్యూల్ తయారుచేసి ఆ షెడ్యూల్ ప్రకారమే నీళ్లు డివిజన్లోకి వదలాలని సంబంధిత లైన్మెన్ కి చెప్పడం జరిగినది. SE & EE & Dy EE & AE వర్క్ ఇన్స్పెక్టర్ లతో మాట్లాడుతూ ఏ డివిజన్లో అయిన వాటర్ సప్లై లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో హ్యాండ్ బోర్స్, పవర్ బోర్స్ ఎన్ని ఉన్నాయి అనీ ఎన్ని రిపేరు లో ఉన్నాయి ఇప్పటివరకు ఎన్ని రిపేర్ చేశారనేది అడిగి తెలుసుకుని మిగతా బోర్స్ అన్నీ కూడా త్వరగా ప్రజలు వినియోగించుకునేలా రిపేర్ చేయించాలని Dy EE & AE లని ఆదేశించారు అంతే ఏ డివిజన్లో అయితే వాటర్ సప్లై ఇబ్బందిగా ఉందో చూసి అక్కడ వాటర్ సప్లై కి కావలసినటువంటి బోర్లు ఉపయోగించుకోవాలని అన్నారు. ఏవైనా బోలు రిపేరు ఉన్న ఈ రెండు రోజుల్లో రిపేర్ చేయించాలని వాటర్ సప్లై కి ఎటువంటి ప్రాబ్లం లేకుండా చూడాలని అన్నారు. రమణ గుట్ట కెసిఆర్ టవర్స్ ,వైఎస్ఆర్ నగర్, ఎల్బీనగర్ లాంటి ప్రదేశాల్లో నీటి కొరత ఉండే ఛాన్స్ ఉన్నందున అక్కడికి దగ్గరలో ఉన్నటువంటి బోర్లు ఏవి ఉన్నా వాటిని వినియోగించుకొని నీటి కొరత రాకుండా చూడాలన్నారు ఏదైనా గుట్టల ప్రదేశాలు లో బోర్లు పడకుండా నీటి కొరత ఉంటే పక్కన కొంచెం దూరంలో ఉన్నటువంటి బోర్లని వినియోగించుకొని నీటి కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ మూడు నెలలు నీళ్లు వదిలేటప్పుడు షెడ్యూల్ ప్రకారం వదిలి ఖమ్మంలోని అన్ని డివిజన్లోకి నీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. దానవైగూడెం ఫిల్టర్ బిట్ నందు ప్రతిరోజు వొక Dy EE & AE డ్యూటీ వేశారు వారి పర్యవేక్షణలోనే డివిజన్లోకి నీరు విడుదల చేయాలన్నారు . ఈ సమావేశంలో లో SE & EE & Dy EES. & AE సవర్క్ ఇన్స్పెక్టర్స్ మరియు లైన్మెన్ పంప్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**- గౌరవాధ్యక్షులుగా తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం మార్చి 7 ప్రజా జ్యోతి**
ఖమ్మంజిల్లా ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ 2024-2026కి గాను నూతన కమిటీ ఎన్నికైంది. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మంత్రి పొంగులేటి



క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు, ముఖ్యసలహాదారులు ఎన్. విజయవర్మ ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా పి. పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులుగా డి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా ఎన్. జీవనసాగర్, కోశాధికారిగా సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా డి. చంటి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎస్.కె. రసూల్, జి.స్వామి, కార్యవర్గసభ్యులుగా ఎస్.కె. దస్తగిరి, సత్తిబాబు, బాబు, మధు, విజయ్, వీరా, సురేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి తరపున అసోసియేషన్ అభివృద్ధికి సహాయసహ కారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

## యూనియన్ బ్యాంకులో ఘనంగా మహిళా దినోత్సవం

ఎర్రుపాలెం, మార్చి 7, ప్రజాజ్యోతి:



మండలంలోని జమలాపురం గ్రామంలో గల యూనియన్ బ్యాంకులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బ్యాంకు సీనియర్ మహిళ ఖాతాదారులైన వాసిరెడ్డి శివకుమారి, సామునూరి సుశీలమ్మ లను బ్యాంకు మేనేజర్ సిస్ట శ్రీనాథ్ ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ బ్యాంకు సిబ్బంది తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. మహిళలు బ్యాంకులు అందించే సేవలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్, ఆర్డిఓ సుహాన్ భరద్వాజ్, క్యాషియర్ రవికుమార్, డి బాలకృష్ణ, గోల్డ్ అప్రైజర్ ఎస్ వాసు, సిబ్బంది బాణావత్ శివాజీ, ధరావత్ పల్లవి, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి ముస్తాబైన రామలింగేశ్వర స్వామి దేవస్థానం



**కారేపల్లి,మార్చి 7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం స్వామి వారి కళ్యాణం నేడు శుక్రవారం శివరాత్రి పర్వదిన సందర్భంగా అత్యంత వైభవోపేతంగా జరపబడునని వ్యవస్థాపక ధర్మకర్త పరస పట్టాభి రామారావు,కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలాచార్యులు అన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం దేవాలయంలో ఏకవార రుద్రాభిషేకములు,అష్టోత్తర గోత్రనామ అర్చనలు,మంగళశాసనం,స్వామివార్ల పల్లకి సేవ,రాత్రి శ్రీ స్వామివారి కళ్యాణం అనంతరం రాస్వామివారి లింగోద్భవకాల అభిషేకం తదితర విశిష్ట పూజా కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. తిరిగి శనివారం ఉదయం నిత్యార్చన,అభిషేకాలు,శ్రీ ఆంజనేయస్వామి వారికి ఆకుపూజ సాయంత్రం గేటుకారేపల్లి, మేకలతండ,దుబ్బతండ గ్రామాల్లో పురవీధి సేవలు ఘనంగా నిర్వహించబడతాయన్నారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని, స్వామివారి దివ్యకళ్యాణం తిలకించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించగలరని పేర్కొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఏన్కూర్ – మార్చి 7, ప్రజాజ్యోతి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏనుకూరు మండలంలోని ఐకెపి కార్యాలయంలో గురువారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కు ముగ్గుల పోటీని నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ,మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలని పలువురు వ్యక్తులు కోరారు. అనంతరం ఓటర్ల దినోత్సవం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ రమేష్, ఐకెపి ఎపిఎం హరినారాయణ, సీసీలు, గ్రామ దీపికలు,గ్రామ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# కళా రంగంలో రాణిస్తున్న నట శిరోమణి నంద్యాల సత్య కుమారి

### తండ్రి ప్రోత్సాహంతో నాటక రంగ ప్రవేశం









**కల్లూరు మార్చి 07(ప్రజా జ్యోతి):** ఆమెచక్కని ఆహార్యంతో రంగస్థల వేదిక పైకి ప్రవేశిస్తే ప్రేక్షకులు మై మరిచిపోతారు ఆమె నటన సౌరభవం రంజింప చేస్తుంది. స్త్రీ,పురుషుల పాత్ర ఏదైనా అలవోకగా జీవం పోసి రాణిస్తారు.సజీవదృశ్యమైన నాటకం తన ప్రాణంగా కళను పోషిస్తున్నారు.అక్షరజ్ఞానం లేని కళాకారిణి పద్యాలను సులువుగా చెప్పడం లో ఆమెకు ఆమె సాటి.పౌరాణిక నాటకంలో పద్యం పాడితే ప్రేక్షకులు పరవశించి పోతారు,ఒదిగి పోతారు.ఆమె ఎవరో కాదు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎర్రబంజర్ గ్రామానికి చెందిన నంద్యాల సక్కు అలియాస్ సత్య కుమారి.పౌరాణికం,సాంఘికం, జానపద నాటకాలు, బుర్రకథలు ఇలా అన్ని రంగాల్లో ముప్పై ఏళ్లుగా అప్రతిహత ప్రదర్శనలతో జాతీయ స్థాయి అవార్డులు సాధిస్తూ కళామతల్లి ముద్దుబిడ్డగా జిల్లాకు వన్నె తీసుకొచ్చారు.

**తండ్రి నుంచి అందిపుచ్చుకున్న కళ**

పైళ్ళ రాఘవులు నాటకరంగ కళాకారుడు.ఆయన ఆరో సంతానంగా పుట్టిన సక్కును చిన్ననాటి నుంచి నాటకాల వద్దకు తండ్రి వెంట వెళ్లే వారు. దీంతో నాటకరంగంపై మక్కువ పెంచుకున్నారు.స్వతహాగా రంగస్థలం ప్రవేశం ఉన్న కుటుంబం కావడం,కళపై అభిమానం,తండ్రి ప్రోత్సాహంతో వీరయ్య నాయుడు,పిచ్చేశ్వరరావు గురువుల వద్ద శిక్షణ తీసుకొని ఆమె కూడా తన పదిహేనో ఏటే రంగస్థలంపై కాలు మోపారు. ఆనాటి నుంచి విభిన్న పాత్రలను పోషిస్తూ పలువురి ప్రశంసలతోపాటు అనేక బిరుదులు,సత్కారాలు పొందారు.జాతీయ,రాష్ట్ర స్థాయి అవార్డులు సైతం గెల్చుకున్నారు.ఒక్కో ఏడాదిలో అరవైకిపైగా ప్రదర్శనలు చేస్తూ నాటకరంగంలో రాణిస్తున్నారు.

**ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పాత్రలు**

సత్యహరిశ్చంద్ర నాటకంలో చంద్రమతి పాత్రకు ఎక్కువ బహుమతులు తెచ్చి పెట్టాయి. బ్రహ్మం గారి నాటకంలో ఆదాంబీ,ఈశ్వరీ పాత్రలతో పాటు,రామాంజనేయ యుద్ధం నాటకంలో శాంతిమతి, తిరుపతమ్మ నాటకంలో తల్లి పాత్ర,పూలరంగడు నాటకంలో ఎస్సై పాత్ర ఇలా లింగబేధం లేకుండా కళాభిమానులను అలరించే పాత్ర లతో ఆహూతులను మెప్పిస్తున్నారు .

**అవార్డులు.. బిరుదులు**

2016లో కళాసౌరభ అవార్డు అందు కున్నారు. 2017లో విశాఖపట్నంకు చెందిన మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఉగాది పురస్కార్,2018లో వే ఫౌండేషన్ జాతీయ స్థాయి కళాకారిణి అవార్డును,2023 మార్చి 18 వ తారీఖున కళావాణి బిరుదు బంగారు అంగుళీకం అందుకున్నారు. జాతీయ,రాష్ట్ర స్థాయిలో అవార్డులు లభించాయి. గాంధర్వ గాయని,గాన సుధ, నటగానమంజరి,జూనియర్ గూడురు సావిత్రి,కళ సౌరోభామ,నటగాన కోకిల, నాట్య మయూరి,మాధుర్యగాన కోకిల,కళావాణి బిరుదులు అందుకున్నారు.

**కళలను ప్రోత్సహించాలి**

రంగస్థలంలో అత్యంత ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న సత్యకుమారి కళాభిమానాన్ని పొందారు.అంతరించిపోతున్న నాటక రంగంలో మొక్క వోని దీక్షతో నాటకాలను ప్రదర్శిస్తూ మన్న లను పొందుతున్నారు, నాటక రంగ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆమె కోరుతున్నారు.పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తూ తమ పాత్రను బ్రతికిస్తున్న కళా శిరోమణి నంద్యాల సత్యకుమారి కళాకారులకు స్ఫూర్తినిస్తుంది.

# జాతరకు కోటిలింగాల ముస్తాబు

### నేటి నుండి మూడు రోజులు జాతర



**కారేపల్లి, మార్చి7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలో కోటమైసమ్మ జాతర తర్వాత అతిపెద్ద జాతర కోటిలింగాల జాతర. ప్రతి ఏడాది శివరాత్రిరోజు ప్రారంభమై మూడు రోజులు నిరాటంకం జరిగే ఈ జాతరకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్ల ను పూర్తి చేసింది. సింగరేణి మండలం పోలంపల్లి సమీపంలోని కోటిలింగాల్లో శివరాత్రి సందర్భంగా ఆదివా సీ గిరిజనుల ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి మూడు రోజులు జాతర జరుగనుంది. ప్రతి ఏడాది కోటిలింగాలలో జరుగు జాతరకు చుట్టుపక్కల జిల్లాల నుండి వేలాది మంది భక్తుల రాకతో ఆప్రాంతం శివనామ స్మరణలతో మారుమోగిపోతుంది. కోటిలింగాల బుగ్గ వాగు వద్ద కాకతీయుల కాలం నుండి శివుడు స్వయంభుడు గా వెలిశారు. ఈప్రాంతంలో జలం భూమి నుండి పైకి ఉబికి వస్తుండటం ఆ నీటి కోసం భక్తులు పోటీపడి తుంటారు. ఆలయ ప్రాంగణంలో గజంతో కూడిన శివలింగం, 108 శివలింగాలు, నాగేంద్రుడు, సాలేపురగు, భక్తకన్నప్ప శివలింగానికి పూజలు చేస్తున్న వంటి ఆకృతులు దాతల సహకారంతో ప్రతిష్టించి ఆలయ విశిష్టతను ఇనుమడింపజేశారు. ఈ జాతరకు ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో బయ్యారం, గార్ల, ఇల్లందు, టేకులపల్లి మండలాల జనం తరలివస్తుంటారు. భక్తులకు కనీస వసతులుకల్పిస్తున్నాం– ఆలయ చైర్మన్ చీమల కృష్ణయ్య. కోటిలింగాల జాతరకు వచ్చే భక్తులకుకనీస వసతులు కల్పిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ చీమల కృష్ణయ్య తెలిపారు. త్రాగునీటి అవసరాలు తీర్చటానికి మంచినీటి ట్యాపులు, స్నానాలకు కోటిలింగాల ఏరు నుండి మోటర్లు పెట్టి స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు దర్శనం చేసుకునేందుకు దర్శనానంతరం సేదతీరేందుకు టెంట్లు సైతం ఏర్పాటు చేశామన్నారు. కాగా జాతర ఏర్పాట్లను కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేశారు.

## డ్వాక్రా రుణాలు మంజూరు

ప్రజాజ్యోతి, మార్చి 7 ఏన్కూరు : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం శాఖ ఏనుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎస్ ఎస్ జి మహామేళ రుణములకు



ముఖ్యఅతిథిగా అభిపూర్ రెహమాన్ పాల్గొని ప్రసంగించారు. ఏన్కూరు మరియు పరిసర ప్రాంత మహిళలకు దాదాపు 3.5 కోట్ల రూపాయల రుణములను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కొరకు తమ బ్యాంకు కట్టుబడి ఉన్నదని, భవిష్యత్తులో మరిన్ని రుణములను బ్యాంకు ద్వారా మహిళలకు ఇచ్చుటకు కృషి చేస్తామన్నారు . బ్యాంకు ద్వారా అందించు ఇన్సూరెన్స్ స్కీముల ప్రాముఖ్యతను సభ్యులకు వివరించారు. డిఆర్డిఏ ఎపిడి మహమ్మద్ నూరుద్దీన్ మాట్లాడుతూ డిసిసిబి కు మరియు %ూజుౌా% కు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.మహిళా సభ్యులకు కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ



కల్లూరు మార్చి 07(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 89 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని తోపుడు బండి ఫౌండేషన్ వారు ఎడిట్రాన్ %ఊ%సి ఎస్ ఆర్ యాక్టివిటీ మేనేజర్ సందీప్ బెంగళూరు నుండి వచ్చి విద్యార్థులకు అందించారు.ఒక్క విద్యార్థికి పరీక్ష పాడ్,జామెంట్రీ బాక్స్,వాటర్ బాటిల్,రెండు పెన్నులు అందజే యడం జరిగింది.పదవ తరగతిలో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు 25వేల రూపాయల పారితోషకాన్ని ఇస్తానని సాధిక్ ఆలి,సందీప్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పూజకు...(మొదటిపేజీ తరువాయి)

ఏక ద్విత్రి కూల పంచకూట ఆలయాలను కూసుమంచిలో నిర్మించారు. శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయం అతి ప్రాచీనం పురాతనమైనది కావడంతో భక్తులు తాకిడి అధికంగా ఉండడంతో ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. శివరాత్రి సందర్భంగా సుమారు 270 మంది వరకు భక్తులు శివ మాలలు ధరించి నిత్యం పూజలు నిర్వహిస్తుంటారు. మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 8 నుండి ప్రారంభమై9 వ తేదీ సాయంత్రంతో ముగియనట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషగిరి శర్మ తెలియజేశారు. 8వ తేదీ శుక్రవారం ఉదయం గణపతి పూజ పుణ్యాహ వాచనం, త్రిశూల పూజ నంది పూజ అంకురారోపణ అఖండ దీపారాధన కార్యక్రమాలు సాయంత్రం 6 గంటలకు ఆలయం చుట్టూ ఊరేగింపు జరుగుతుంది. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు,పూజా కార్యక్రమాలు, సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారు పెళ్లి కుమారుడుగా ఊరేగుతారు. రాత్రి 9 గంటలకు లింగోద్భవ కాలం అభిషేకాలు జరుగును. అదే రోజు అర్ధరాత్రి ఒంటిగంటకు స్వామి అమ్మవార్లకు కళ్యాణ మహోత్సవం జరుగును. శనివారం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అభిషేక కార్యక్రమం,గణపతి పూజ, పుణ్యాహ వాచనము, నవగ్రహ హెూమము, రుద్ర హెూమము చండీ హెూమము,కార్యక్రమం జరుగును. సాయంత్రం 4 గంటలకు స్వామి అమ్మవారికి వసంతోత్సవంగా ఊరేగింపుగా బయలుదేరు తాడు. శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయంలోని రామలింగేశ్వర స్వామి ని స్పృశించి కూసుమంచిలోని రామలింగేశ్వర స్వామిని నిలువెల్లా సూర్యకిరణాలు ప్రసరిస్తూ ఉంటాయి. ఈ కిరణాలు తాకుతూ ఉండడంతో భక్తులు ఈ దృశ్యాలను చూసేందుకు రెండు కళ్ళు సరిపోవు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ దేవాలయం కార్తీక మాసంలో కొత్త కళను సంతరించుకుంటుందని చెప్పవచ్చును.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం






**ఖమ్మం మార్చి 7 ప్రజాజ్యోతి :** ఈ సందర్భంగా జిల్లా మరియు నగర కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ , మహ్మద్ జావేద్ లు మాట్లతూ గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఇటీవల %దీజీూ% యొక్క ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధించింది. ఈ పథకం కింద స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించింది మరియు ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారాన్ని మార్చి 6, 2024లోపు బహిరంగపరచాలని మరియు ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ూదీ×%)ని ఆదేశించింది. ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా విస్తృతంగా స్వాగతించబడింది.ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార %దీజీూ%, సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇబ్బందులను ఎదుర్కొంటుంది.

2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి రాజకీయ పార్టీలు సమిష్టిగా 12,000 కోట్లకు పైగా అందుకోగా, %దీజీూ% ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుంది, ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55% ఉన్నాయి.దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా మారిన తర్వాత, ఎంపిక చేసిన కార్పొరేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం చేసే అవకాశం గురించి బీజేపీ స్పష్టంగా ఆందోళన చెందుతోంది. సమాచారాన్ని పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెచ్చింది. వివరాలను పంచుకోవడానికి జూన్ 30, 2024 వరకు పొడిగించాలని కోరుతూ నిన్న, %ూదీ×% సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తును దాఖలు చేసింది. మీకు తెలిసినట్లుగా, దేశంలోని అతి పెద్ద మరియు పూర్తిగా కంప్యూటరైజ్డ్ బ్యాంక్ ఎలక్టోరల్ బాండ్ల గురించి సమాచారాన్ని అందించడానికి ఐదు నెలల సమయం అవసరం లేదు కాబట్టి, జాప్యం సందేహాస్పదమే. భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని ఉపయోగించుకుంటున్నారని సూచించింది. ప్రభుత్వ సంస్థలు మరియు సంస్థలపై ఒత్తిడి తేవడం ద్వారా సత్యాన్ని ఎలా దాచిపెడుతున్నారనే దానిపై దేశ ప్రజలకు మరింత అవగాహన పెరుగుతోంది. ఈ కుట్రకు ప్రతిస్పందనగా జిల్లా నగర శ్రేణులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించ నైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో వీరితోపాటు ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కార్యనిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, జిల్లా %×చీుఖజ% అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు %ూణ% గౌస్, జిల్లా మైనారిటీ,%ూదీజ%, కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు సయ్యద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, మద్దినేని రమేష్, మద్ది వీరారెడ్డి, సింగు రాజయ్య, పాకలపాటి శేషగిరి రావు, పల్లెబోయిన భారతి చంద్రం, నాగుల్ మీరా, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,%×చీుఖజ,ూదీజ,ూు% సెల్ అద్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, దేవత్ శంకర్ నాయక్, %×చీుఖజ% నాయకులు విప్లవ కుమార్,%వీణ‾% పాషా,అబ్దుల్ రెహమాన్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కామా అశోక్, భూక్యా బాలాజి నాయక్,మహమూద్,వాసిం, ముజాహిద్దీన్, తవిడబోయిన రవి, బోజెడ్ల సత్యనారాయన, నుకారపు వేంకటేశ్వర్లు, కొత్తపల్లి పుష్ప, ప్రభావతి రెడ్డి, జ్యోష్ణ, సుగుణ,సంపటం నరసింహారావు, నగేష్ , షఫి, గడ్డం వెంకటయ్య, వెనిగండ్ల సత్యనారాయన, పాషా, కాళంగి కనకరాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిఆర్ఎస్ పార్టీలో లుకలుకలు

**ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం రసాభస**



**ఖమ్మం మార్చి 7 ప్రజా జ్యోతి :** నాయకుల ఎదురుగానే బాహబాహికి దిగిన కార్యకర్తలు, కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన నాయకులు జిల్లా అధ్యక్షుడు తాత మధు టార్గెట్ గా బొమ్మెర రామ్మూర్తి బూతు పురాణం రామ్మూర్తి కి మద్దతు పలికిన మాజీ ఎమ్మెల్యే బానోత్ మధన్ లాల్... గొడవను ఆపలేక తల పట్టుకున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నామాను పొగుడుతూ జిల్లా నాయకులను తిట్టిన బొమ్మెర రామ్మూర్తి రామ్మూర్తి వ్యాఖ్యల వెనుక మాజీ మంత్రి హస్తముందని కార్యకర్తల గుసగుసలు. ఈరోజు ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు ను ఆకాంక్షిస్తూ వివిసి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సభ రసాభాస గా మిగిలింది టిఆర్ఎస్ అంతర్గత కుమ్ములాటలు మరోసారి బయటపడ్డాయి ఉద్యమ నాయకుడు బొమ్మన రామ్మూర్తి బహిరంగంగానే జిల్లా అధ్యక్షుడు తాత మధు పై తీవ్ర విమర్శలు చేశారు. అసలు టిఆర్ఎస్ ఓటమికి జిల్లాలో కారణం తాత మధునే అని తాతా మధు పార్టీలో ఒక విధంగా బయట ఒక విధంగా అనేకమార్లు బి ఆర్ఎస్ నాయకుల పై విమర్శలు చేశారని ఇది ఇది అందరికీ తెలుసునని ఉద్యమ నాయకులకు పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు ఎటువంటి సముచిత స్థానం లభించలేదని అందుకే పార్టీ ఖమ్మం జిల్లాలో భ్రష్టు పట్టిందని అన్నారు. మాజీ మంత్రి అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపుకు అందరూ కలిసి కట్టుగా కష్టపడి పనిచేసి నామా నాగేశ్వరరావుకు మన విజయం చేకూర్చాలని వారు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

